# నగర పంచాయతి కార్యాలయము పరకాల
## జిల్లా:వరంగల్

## కౌన్సిల్ ప్రస్తావన

ఆర్.ఓ.సి నెం.జి1/610/న.పం.ప/2014. తేది:03-09-2014.

విషయము:- నగర పంచాయతి పరకాల - ఆస్థి పన్ను - కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీలలో ఆస్థి పన్ను విధింపు - పన్ను రేటు - నిర్ణయించుట - కౌన్సిల్ ఆమోదము గురించి.

సందర్భము:- శ్రీయుత కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, హైద్రాబాద్ గారి సర్క్యులర్ ఆర్.ఓ.సి.నెం.226/2014/యమ్-1, తేది:23.09.2014.

కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీలలో, నగర పంచాయతిలలో ఆస్థి పన్ను విధింపు గురించి పై సంధ్భము ద్వార సర్క్యులర్ జారీచేయుచూ దాని ప్రకారం పన్ను నిర్దారణ చేయుటకు ఆదేశాలు జారీ చేసినారు. పరకాల గ్రామ పంచాయతిని 29.08.2011 తేది నుండి నగర పంచాయతిగా ఏర్పాటు చేయడం అయినది. ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ప్రతి మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణంద్వార ఆస్థి పన్ను విధించవలెయును. ఆస్థి పన్ను విధించుటకు నిర్ణయం తీసుకొను తీర్మాణంలో ఆస్థి పన్ను రేటు, ఏ తేది నుండి పన్ను విధించనున్నది నిర్దారించవలెయును.

పై విధముగా తీర్మాణం చేయుటకు ముందు చట్టంలోని సెక్షన్ 82 (2)లో కౌన్సిల్ అనురించవల్సిన విధానం నిర్దేశించబడినది. కౌన్సిల్ వారు భవనములు మరియు భూముల మీద ఆస్థి పన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరపు అద్దె విలువ మీద ఎంత శాతము ఆస్థి పన్ను విధించుటకు సంకల్పించినారో దిగువ విధముగా ప్రతిపాదించ వలసియున్నది. అదేవిధముగా వార్షిక అద్దె విలువ పై నివాస భవనాల పై 25 %, నివాసేతర భవనాల పై 33 % మించకుండా రేటును నిర్ణయించవలెను.

| ఆస్థి పన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్థి పన్ను విధించుటకు ప్రతిపాదించబడిన శాతము (%) | |
|---|---|---|
| | నివాస భవనముల % | నివాసేతర భవనములు % |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 12 | 16 |
| నీటి పన్ను | 3 | 4 |
| డ్రైనేజి పన్ను | 3 | 4 |
| స్కావెంజింగ్ పన్ను | 2 | 2 |
| లైటింగ్ పన్ను | 3 | 4 |

వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టు ప్రక్కల లేని భూముల మీద (ఖాళి స్థలం లో కూడా ఆస్థి పన్ను విధించాలి సెక్షన్ 85 (3) ప్రకారం ఫ్లింత్ ఏరియా పై 3 వంతుల కంటే ఎక్కువగా ఉన్న ఖాళి స్థలం పై పన్ను విధించవలెను. పై భూమల పై ఆస్థి పన్ను విధించునపుడు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటి రూల్స్ (8 & 9) పన్ను మదింపు రూల్స్ 1990 ప్రకారం స్టాంప్ & రిజిష్ట్రేషన్ శాఖ వారు విధించిన భూముల విలువ పై 0.20 % పన్ను విధించవలెను.

Scanned by CamScanner

| ఆస్థి పన్ను స్వభావము | మూల ధనము విలువలో విధించబడు ఆస్థి పన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10 % |
| నీటి పన్ను | 0.04 % |
| డ్రైనేజి పన్ను | 0.02 % |
| స్కావెంజింగ్ పన్ను | 0.02 % |
| లైటింగ్ పన్ను | 0.02 % |
| మొత్తం | 0.20 % |

పైన తెలిపిన ఆస్థి పన్నులు 01.04.2015వ తేది నుండి విధించుటకు ప్రతిపాదించవలయును.
(నోటు: ఒక రూపాయి ఆస్థి పన్నుకు 8 పైసలు గ్రంథాలయ సెస్ వసూలు చేయవలయును)

01.04.2015 వ తేది నుంచి ఆస్థి పన్ను పైన తెలిపిన రేట్లు ప్రకారం విధించు కౌన్సిల్ వారి ప్రతిపాదనను ఒక నోటిసు ద్వార వార్త పత్రికలో ప్రచురించబడిన ఒక నెల రోజుల లోపు ప్రజల నుండి అభ్యంతరంలు కౌన్సిల్ వారి పరిశీలన కొరకు కోరవలసియున్నది.

ఆస్థి పన్ను నిర్దారణ చేయుటకు చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళిక ఈ క్రింది విధంగా కలదు.

1. తేది:06.10.2014 కౌన్సిల్ తీర్మాణము చేయుటకు ఎజెండా జారీ చేయుట
2. తేది:10.10.2014 కౌన్సిల్ తీర్మాణము ద్వార ఆస్థి పన్ను రేటు ప్రతిపాదించుట
3. అభ్యర్థనలు స్వీకరించుటకు తేది:15.10.2014 ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల పై ఉంచుట, పట్టణ ప్రజలకు తెలిసే విధముగా టాం టాం చేయుట మరియు వార్తా పత్రికలలో ప్రకటణ చేయుట.
4. తేది:20.11.2014 లోపు అభ్యంతరముల స్వీకరణ
5. తేది:25.11.2014 అభ్యంతరముల పరిశీలన
6. తేది:30.11.2014 న కౌన్సిల్ తీర్మాణము
7. తేది:10.12.2014 నగర పంచాయతిలో విధించబడు ఆస్థి పన్ను రేట్లు అమలులోకి వచ్చు తేదిని గెజిట్‌లో ప్రచురించుట.

ఈ విషయమును పరిశీలించి తగు విధముగా సదరు ప్రతిపాదన మీద తమ ఉద్దేశ్యము తెలుపుటకు కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టనైనది.

"ఆమోదించనైనది"

సం/-
చైర్మన్
నగర పంచాయతి పరకాల

కౌన్సిల్ తీర్మాణము నెం.34, తేది:03/09/2014.

// నిజప్రతి //

కమిషనర్,
నగర పంచాయతి పరకాల.

Scanned by CamScanner